11-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - తండ్రి మరియు పిల్లల యొక్క కర్మల మధ్యన వ్యత్యాసం ఏదైతే ఉందో దానిని గుర్తించండి, తండ్రి పిల్లలైన మీతో ఆడుకోగలరు కానీ తినలేరు"

**ప్రశ్న:-** సత్యమైన సాంగత్యము తీరానికి చేరుస్తుంది, కుసాంగత్యము ముంచేస్తుంది - దీని భావార్థము ఏమిటి?

**జవాబు:-** ఇప్పుడు మీరు సత్యమైన సాంగత్యమును చేస్తారు అనగా తండ్రితో బుద్ధియోగాన్ని జోడిస్తారు, కావున మీరు తీరానికి చేరుకుంటారు. మళ్ళీ నెమ్మది-నెమ్మదిగా చెడు సాంగత్యములోకి అనగా దేహ సాంగత్యములోకి రావడంతో దిగిపోతూ ఉంటారు ఎందుకంటే సాంగత్యపు రంగు అంటుకుంటుంది, అందుకే - సత్యమైన సాంగత్యము తీరానికి చేరుస్తుంది, చెడు సాంగత్యము ముంచేస్తుంది అని అంటారు. మీరు దేహసహితంగా దేహపు సర్వ సంబంధాలను మరచి తండ్రితో సాంగత్యమును చేయండి అనగా తండ్రిని స్మృతి చేయండి, తద్వారా తండ్రి సమానముగా పావనముగా అవుతారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఒక్క తండ్రిని సహచరునిగా చేసుకుని, మీతోనే కూర్చుంటాము, మీ నుండే వింటాము, మీతోనే తింటాము... అన్నది అనుభవం చేయాలి. చెడు సాంగత్యమును వదిలి సత్యమైన సాంగత్యములో ఉండాలి.
2. కర్మల లెక్కాచారాన్ని స్మృతి యాత్ర మరియు కర్మభోగము ద్వారా సమాప్తం చేసి, సంపూర్ణ పావనులుగా అవ్వాలి. సంగమయుగములో స్వయాన్ని పూర్తిగా ట్రాన్స్ఫర్ చేయాలి.

## వరదానము:- హృదయముతో 'నా బాబా' అని అంటూ సత్యమైన వ్యాపారము చేసే సరెండర్ మరియు మరజీవా భవ

బ్రహ్మాకుమారులుగా-కుమారీలుగా అవ్వటము అనగా సరెండర్ అవ్వటము. ఎప్పుడైతే హృదయముతో 'నా బాబా' అని అంటారో, అప్పుడు బాబా కూడా - పిల్లలూ, అంతా మీదే అని అంటారు. ప్రవృత్తిలో ఉన్నా, సెంటరులో ఉన్నా కానీ ఎవరైతే హృదయముతో నా బాబా అని అన్నారో, వారిని తండ్రి తమవారిగా చేసుకున్నారు, ఇది హృదయము యొక్క వ్యాపారము, నోటితో చేసే స్థూలమైన వ్యాపారము కాదు. సరెండర్ అనగా శ్రీమతము లోపల ఉండేవారు. ఈ విధంగా సరెండర్ అయ్యేవారే మరజీవా బ్రాహ్మణులు.

## స్లోగన్:- ఒకవేళ 'నాది' అన్న పదము పట్ల ప్రేమ ఉన్నట్లయితే అనేక 'నా' అన్నవాటిని ఒక్క 'నా బాబా' లో ఇముడ్చి వేయండి.

12-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - డెడ్ సైలెన్స్‌లోకి వెళ్ళే అభ్యాసము చేయండి, బుద్ధి తండ్రివైపు ఉన్నట్లయితే అశరీరులుగా అయ్యేందుకు తండ్రి కూడా మీకు సకాష్‌ను ఇస్తారు"

**ప్రశ్న:-** పిల్లలైన మీకు ఎప్పుడైతే జ్ఞానమనే మూడవ నేత్రము లభిస్తుందో, అప్పుడు ఏ సాక్షాత్కారము జరుగుతుంది?

**జవాబు:-** సత్యయుగ ఆది నుండి కలియుగ అంతిమం వరకు మనం ఏ విధంగా పాత్రను అభినయిస్తాము అన్నది అంతా సాక్షాత్కారమవుతుంది. మీరు మొత్తం విశ్వం గురించి ఆది నుండి అంతిమం వరకూ తెలుసుకుంటారు. అలా తెలుసుకోవడాన్నే సాక్షాత్కారము అని అంటారు. మనము ఒకప్పుడు దైవీ గుణాలు గల దేవతలుగా ఉండేవారమని, అసురీ గుణాలు కలవారిగా అయ్యామని, ఇప్పుడు మళ్ళీ దైవీ గుణాలు కల దేవతలుగా అవుతున్నాము అని మీరు ఇప్పుడు అర్థం చేసుకున్నారు. ఇప్పుడు మనం కొత్త ప్రపంచంలోకి, కొత్త ఇంటిలోకి వెళ్తాము.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మీ లెక్కాచారాలన్నింటినీ తీర్చుకొని సైలెన్స్ వరల్డ్‌లోకి వెళ్ళేందుకు ఏర్పాట్లు చేయాలి. స్మృతిబలం ద్వారా ఆత్మను సంపూర్ణ పావనంగా తయారుచేసుకోవాలి.
2. జ్ఞానసాగరుని జ్ఞానాన్ని స్వరూపములోకి తీసుకురావాలి. విచార సాగర మంథనము చేసి మీ నిర్ణయాన్ని మీరే తీసుకోవాలి. జీవన్ముక్తిలో శ్రేష్ఠ పదవిని పొందేందుకు దైవీ గుణాలను ధారణ చేయాలి.

## వరదానము:- తండ్రితో ఉంటూ-ఉంటూ వారి సమానంగా అయ్యి సర్వ ఆకర్షణల ప్రభావము నుండి ముక్త భవ

ఎక్కడైతే తండ్రి స్మృతి ఉంటుందో అనగా తండ్రి తోడు ఉంటుందో అక్కడ దేహాభిమానము ఉత్పన్నమవ్వలేదు. తండ్రితో కలిసి తండ్రికి దగ్గరగా ఉండేవారు, ప్రపంచపు వికారీ వైబ్రేషన్లు మరియు ఆకర్షణల ప్రభావము నుండి దూరమైపోతారు. ఈ విధంగా కలిసి ఉండేవారు, కలిసి ఉంటూ–ఉంటూ తండ్రి సమానంగా అయిపోతారు. తండ్రి ఏ విధంగా ఉన్నతోన్నతమైనవారో, అలా పిల్లల స్థితి కూడా ఉన్నతంగా తయారవుతుంది. కింద ఉన్న ఏ విషయాలూ వారిపై ప్రభావమును చూపించలేవు.

## స్లోగన్:- మనస్సు మరియు బుద్ధి కంట్రోల్‌లో ఉన్నట్లయితే అశరీరిగా అవ్వటము సహజమైపోతుంది.

# "మధురమైన పిల్లలూ - మొత్తం ప్రపంచమంతటిలోనూ మీ వంటి పదమాపదమ భాగ్యశాలీ విద్యార్థులు ఇంకెవరూ లేరు, మిమ్మల్ని స్వయంగా జ్ఞానసాగరుడైన తండ్రి శిక్షకునిగా అయి చదివిస్తారు"

**ప్రశ్న:-** ఏ అభిరుచి సదా ఉన్నట్లయితే మోహపు బంధనాలు తెగిపోతాయి?

**జవాబు:-** సేవ చేయాలనే అభిరుచి ఉన్నట్లయితే మోహపు బంధనాలు తెగిపోతాయి. ఈ కనుల ద్వారా ఏదైతే చూస్తున్నామో, అదంతా వినాశీ అని సదా బుద్ధిలో ఉండాలి. వీటిని చూస్తూ కూడా చూడకూడదు. తండ్రి శ్రీమతము ఏమిటంటే – చెడు వినకండి, చెడు చూడకండి...

## ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సూర్యవంశ రాజధాని యొక్క బహుమతిని తీసుకునేందుకు బాప్‌దాదా యొక్క ప్రశంసలను తీసుకోవాలి. సేవ చేసి చూపించాలి. మోహపు బంధనాలను తెంచివేయాలి.
2. జ్ఞానసాగరుడు, విదేహీ అయిన తండ్రి స్వయంగా చదివించేందుకు వస్తారు కావున రోజూ చదువుకోవాలి. ఒక్కరోజు కూడా చదువును మిస్ చేయకూడదు. తండ్రి సమానముగా విదేహీగా అయ్యేందుకు పురుషార్థం చేయాలి.

## వరదానము:- తమ ప్రాక్టికల్ జీవితపు ప్రమాణము ద్వారా సైలెన్స్ శక్తి యొక్క ధ్వనిని వ్యాపింపజేసే విశేషమైన సేవాధారీ భవ

ప్రతి ఒక్కరికీ సైలెన్స్ శక్తిని అనుభవము చేయించటము – ఇది విశేషమైన సేవ. ఏ విధంగా సైన్స్ శక్తి ప్రసిద్ధమైనదో, అలా సైలెన్స్ శక్తి ప్రసిద్ధమవ్వాలి. సైలెన్స్ శక్తి, సైన్స్ శక్తి కన్నా గొప్పది అని అందరి నోటి నుండి శబ్దం వెలువడాలి. ఆ రోజు కూడా రానున్నది. సైలెన్స్ శక్తి యొక్క ప్రత్యక్షత అనగా తండ్రి ప్రత్యక్షత. సైలెన్స్ శక్తి యొక్క ప్రత్యక్ష ప్రమాణము – మీ అందరి జీవితము. ప్రతి ఒక్కరూ నడుస్తూ–తిరుగుతూ ఉన్న పీస్ మోడల్స్‌గా కనిపించాలి, అప్పుడు సైన్స్ వారి యొక్క దృష్టి కూడా సైలెన్స్ వారివైపుకు వెళ్తుంది. ఇటువంటి సేవను చెయ్యండి, అప్పుడు విశేషమైన సేవాధారులు అని అంటారు.

## స్లోగన్:- సేవ మరియు స్థితి యొక్క బ్యాలెన్స్‌ను ఉంచినట్లయితే సర్వుల బ్లెసింగ్స్ (దీవెనలు) లభిస్తూ ఉంటాయి.

14-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీరు చదువును ఎప్పుడూ మిస్ చేయకూడదు, చదువు ద్వారానే స్కాలర్షిప్ లభిస్తుంది, అందుకే తండ్రి ద్వారా ఏ జ్ఞానమైతే లభిస్తుందో దానిని గ్రహించండి"

**ప్రశ్న:-** అర్హులైన బ్రాహ్మణులు అని ఎవరినంటారు, వారి గుర్తులను వినిపించండి?

**జవాబు:-** అర్హులైన బ్రాహ్మణులు ఎవరంటే - 1) ఎవరికైతే బాబా గీతాజ్ఞానం నోటికి కంఠస్థమై ఉంటుందో, 2) ఎవరైతే అనేకులను తమ సమానముగా తయారుచేస్తూ ఉంటారో, 3) ఎవరైతే అనేకులకు జ్ఞాన ధనము యొక్క దానపుణ్యాలను చేస్తూ ఉంటారో, 4) ఎవరైతే ఎప్పుడూ పరస్పరం అభిప్రాయ భేదాలలోకి రారో, 5) ఎవరికైతే ఏ దేహధారిలోనూ బుద్ధి వేలాడుతూ ఉండదో వారు. 6) బ్రాహ్మణులు అనగా ఏ భూతము లేనివారు, దేహ అహంకారాన్ని వదిలి దేహీ-అభిమానులుగా ఉండేందుకు పురుషార్థము చేసేవారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. శ్రీమతాన్ని వదిలి ఎప్పుడూ పరమతముపై నడవకూడదు. తప్పుడు మాటలలోకి వచ్చి చదువు నుండి ముఖాన్ని తిప్పుకోకూడదు. అభిప్రాయ భేదాలలోకి రాకూడదు.
2. స్వయాన్ని పరిశీలించుకోవాలి - మేము ఎక్కడా నిర్లక్ష్యం చేయడం లేదు కదా? చదువుపై పూర్తి అటెన్షన్ ఉందా? సమయాన్ని వ్యర్థం చేయడం లేదు కదా? ఆత్మాభిమానిగా అయ్యానా? ఆత్మిక సేవను హృదయపూర్వకంగా చేస్తున్నానా?

**వరదానము:- ఆత్మిక అథారిటీతోపాటు నిరహంకారులుగా అయ్యి సత్య జ్ఞానము యొక్క ప్రత్యక్ష స్వరూపాన్ని చూపించే సత్యమైన సేవాధారీ భవ**

ఏ విధంగా వృక్షములో ఎప్పుడైతే సంపూర్ణ ఫలాల అథారిటీ వస్తుందో, అప్పుడు ఆ వృక్షము ఒంగుతుంది అనగా నిర్మానంగా అయ్యి సేవ చేస్తుంది, అదే విధంగా ఆత్మిక అథారిటీ కల పిల్లలు ఎంతటి గొప్ప అథారిటీలుగా ఉంటారో అంతటి నిర్మానులుగా మరియు సర్వులకు స్నేహులుగా ఉంటారు. అల్పకాలిక అథారిటీ కలవారు అహంకారులుగా ఉంటారు, కానీ సత్యతా అథారిటీ కలవారు అథారిటీతోపాటుగా నిరహంకారులుగా కూడా ఉంటారు - ఇదే సత్యమైన జ్ఞానానికి ప్రత్యక్ష స్వరూపము. సత్యమైన సేవాధారి యొక్క వృత్తిలో ఎంతటి అథారిటీ ఉంటుందో, వారి వాణిలో అంతే స్నేహము మరియు నమ్రత ఉంటాయి.

**స్లోగన్:- భాగ్యానికి ఆధారము త్యాగము, త్యాగము లేకుండా భాగ్యము లభించదు.**

15-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - జ్ఞానసాగరుడైన తండ్రి మీకు రత్నాలతో పళ్ళాలను నింపి-నింపి ఇస్తారు, ఎంత కావాలనుకుంటే అంతగా మీ జోలెను నింపుకోండి, అన్ని చింతల నుండి నిశ్చింతులుగా అయిపోండి"

**ప్రశ్న:-** జ్ఞానమార్గములోని ఏ విషయమును భక్తి మార్గములో కూడా ఇష్టపడతారు?

**జవాబు:-** స్వచ్ఛత. జ్ఞానమార్గములో పిల్లలైన మీరు స్వచ్ఛముగా అవుతారు. తండ్రి మీ మురికిపట్టిన వస్త్రాలను స్వచ్ఛముగా తయారుచేయడానికి వచ్చారు, ఎప్పుడైతే ఆత్మ స్వచ్ఛముగా అనగా పావనముగా అవుతుందో అప్పుడు ఇంటికి వెళ్ళేందుకు, ఎగిరేందుకు రెక్కలు వస్తాయి. భక్తిలో కూడా స్వచ్ఛతను చాలా ఇష్టపడతారు. స్వచ్ఛముగా అయ్యేందుకు గంగలోకి వెళ్ళి స్నానం చేస్తారు, కానీ నీటితో ఆత్మ స్వచ్ఛముగా అవ్వలేదు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. కళ్యాణకారీ తండ్రికి మనం పిల్లలము, అందుకే స్వయం మరియు సర్వుల కళ్యాణమునూ చేయాలి. సంపాదన సమాప్తమైపోయే విధమైన కర్మలేవీ జరుగకూడదు, ఇందులో జాగ్రత్తగా ఉండాలి.
2. చదువును బాగా చదువుకొని జ్ఞాన రత్నాలతో మీ జోలెను నింపుకోవాలి. స్కాలర్షిప్ తీసుకునేందుకు పురుషార్థము చేయాలి. తండ్రి సమానముగా చింతలన్నింటి నుండి దూరముగా, నిశ్చింతులుగా ఉండాలి.

## వరదానము:- రియలైజేషన్ యొక్క శక్తి ద్వారా పాత స్వభావము, సంస్కారాల నుండి అతీతంగా అయ్యే మాయాజీత్ భవ

ఈ పాత దేహము యొక్క స్వభావము మరియు సంస్కారాలు చాలా కఠినమైనవి, ఇవి మాయాజీతులుగా అవ్వటంలో చాలా విఘ్నరూపంగా అవుతాయి. స్వభావ-సంస్కారాల రూపీ సర్పము అంతమైపోతుంది కూడా, కానీ రేఖ మిగిలిపోతుంది, అది సమయము వచ్చినప్పుడు పదే-పదే మోసగిస్తుంది. చాలాసార్లు మాయకు ఎంతగా వశీభూతులైపోతారంటే, ఇక తప్పును తప్పుగా కూడా భావించరు. పరవశులైపోతారు. అందుకే చెక్ చేసుకోండి మరియు రియలైజేషన్ యొక్క శక్తి ద్వారా దాగి ఉన్న పాత స్వభావ-సంస్కారాల నుండి అతీతంగా అవ్వండి, అప్పుడు మాయాజీతులుగా అవుతారు.

## స్లోగన్:- "నాది" అనే అనేక సంబంధాలను సమాప్తి చేయటమే ఫరిశ్తాగా అవ్వటము.

16-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - జ్ఞానము యొక్క డిపార్ట్మెంట్ వేరు, యోగము డిపార్ట్మెంట్ వేరు. యోగముతో ఆత్మ సతోప్రధానముగా అవుతుంది, యోగము కొరకు ఏకాంతము అవసరము"

**ప్రశ్న:-** స్థిరమైన స్మృతిలో ఉండేందుకు ఆధారము ఏమిటి?

**జవాబు:-** మీ వద్ద ఏదైతే ఉందో, దానినంతటినీ మర్చిపోండి. శరీరము కూడా గుర్తుండకూడదు. అంతా ఈశ్వరీయ సేవలో పెట్టండి. ఇందులోనే శ్రమ ఉంది. ఈ బలిహారము ద్వారా స్మృతి స్థిరముగా నిలువగలదు. పిల్లలైన మీరు ప్రేమగా తండ్రిని స్మృతి చేస్తే, ఆ స్మృతితో స్మృతి కలుస్తుంది. బాబా కూడా కరెంట్ ఇస్తారు. ఆ కరెంట్ ద్వారానే ఆయువు పెరుగుతుంది. ఆత్మ సదా ఆరోగ్యవంతముగా అవ్వగలుగుతుంది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తండ్రి నుండి సెర్చ్ లైట్ తీసుకునేందుకు ఉదయముదయమే లేచి తండ్రి స్మృతిలో కూర్చోవాలి. రాత్రివేళలో మేల్కొని ఒకరికొకరు కరెంట్‌ను ఇచ్చుకుంటూ సహాయకులుగా అవ్వాలి.
2. మీ సర్వస్వాన్ని ఈశ్వరీయ సేవలో సఫలం చేసుకొని ఈ పాత శరీరాన్ని కూడా మరచి తండ్రి స్మృతిలో ఉండాలి. పూర్తిగా బలిహారమవ్వాలి. దేహీ-అభిమానులుగా ఉండే శ్రమ చేయాలి.

## వరదానము:- స్వదర్శన చక్రము ద్వారా మాయ యొక్క అన్ని చక్రాలను సమాప్తము చేసే మాయాజీత్ భవ

తమను తాము తెలుసుకోవటము అనగా స్వదర్శనమవ్వటము మరియు చక్రము యొక్క జ్ఞానాన్ని తెలుసుకోవటము అనగా స్వదర్శన చక్రధారిగా అవ్వటము. ఎప్పుడైతే స్వదర్శన చక్రధారులుగా అవుతారో, అప్పుడు మాయ యొక్క అనేక చక్రాలు స్వతహాగా సమాప్తమైపోతాయి. దేహభానము యొక్క చక్రము, సంబంధాల చక్రము, సమస్యల చక్రము... ఇవి మాయ యొక్క అనేక చక్రాలు. 63 జన్మలు ఈ అనేక చక్రాలలో చిక్కుకుంటూ ఉన్నారు, ఇప్పుడు స్వదర్శన చక్రధారిగా అవ్వటం ద్వారా మాయాజీతులుగా అయ్యారు. స్వదర్శన చక్రధారిగా అవ్వటము అనగా జ్ఞాన-యోగాలనే రెక్కలతో ఎగిరే కళలోకి వెళ్ళటము.

## స్లోగన్:- విదేహీ స్థితిలో ఉన్నట్లయితే పరిస్థితులు సహజంగానే దూరమైపోతాయి.

17-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్ - 12-12-98 మధువనం

## "నాది-నాది అన్న దేహ-అభిమానాన్ని వదిలి బ్రహ్మాబాబా అడుగులో అడుగు వెయ్యండి"

- ❖ ఈ రోజు బాప్‌దాదా తమ నలువైపుల ఉన్న శ్రేష్ఠ బ్రాహ్మణ ఆత్మలను చూస్తున్నారు.
- ❖ ఒకవేళ బ్రహ్మా యొక్క ప్రతి అడుగు సమానంగా అడుగుపై అడుగు వేస్తూ ఫాలో చేస్తూ ఉన్నట్లయితే – ఒకటేమో స్వయాన్ని సదా సహజ పురుషార్థులుగా అనుభవం చేస్తారు మరియు సదా సంపూర్ణత అనే గమ్యాన్ని సమీపంగా అనుభవం చేస్తారు. బ్రహ్మాబాబా వతనములోకి పిల్లలైన మీ అందరినీ సంపూర్ణ అవ్యక్త ఫరిశ్తాలుగా అవ్వమని ఆహ్వానిస్తున్నారు. "రండి పిల్లలూ, మధురమైన పిల్లలూ, త్వరత్వరగా రండి" బ్రహ్మాబాబా పిలుపును వినండి, దానిని క్యాచ్ చేయండి.
- ❖ దేహము యొక్క అభిమానము చాలా సూక్ష్మమైనది. ఎక్కడైతే నాది అనేది ఉంటుందో అక్కడ అభిమానము తప్పకుండా ఉంటుంది. అది తమ విశేషతల విషయములో కావచ్చు, నా విశేషత, నా గుణము, నా సేవ, ఈ నాది అనేవన్నీ – ప్రభు ప్రసాదాలు, ఇవి నావి కావు, ప్రసాదాన్ని నాదిగా భావించటమంటే, ఇది దేహ–అభిమానము. ఈ అభిమానాన్ని వదలటమే సంపన్నంగా అవ్వటము.
- ❖ వర్తమాన సమయములో నెగటివ్ మరియు వ్యర్థ సంకల్పాల రూపీ మాయ స్వరూపము మెజారిటీలో ఉంది. విశ్వ కళ్యాణకారీ స్థితి అనగా సదా అనంతమైన వృత్తి ఉండాలి, దృష్టి ఉండాలి మరియు అనంతమైన స్థితి ఉండాలి. వృత్తిలో కొంచెము కూడా ఏ ఆత్మ పట్ల నెగటివ్ లేక వ్యర్థ భావన ఉండకూడదు.

### వరదానము:- అవినాశీ ప్రాప్తుల స్మృతి ద్వారా తమ శ్రేష్ఠ భాగ్యపు సంతోషములో ఉండే ఇచ్ఛామాత్రం అవిద్యా భవ

ఎవరికైతే తండ్రే భాగ్యవిధాతనో, వారి భాగ్యము ఎలా ఉంటుంది! సదా ఈ సంతోషమే ఉండాలి – భాగ్యము అనేది మా జన్మ సిద్ధ అధికారము. వాహ్ నా శ్రేష్ఠ భాగ్యము మరియు భాగ్యవిధాత అయిన తండ్రి! ఈ పాటనే గానం చేస్తూ సంతోషములో ఎగురుతూ ఉండండి. ఎటువంటి అవినాశీ ఖజానా లభించిందంటే, అది అనేక జన్మలు తోడుగా ఉంటుంది, దానిని ఎవ్వరూ లాక్కోలేరు, దోచుకోలేరు. ఎటువంటి కోరికా లేనటువంటి ఎంతటి పెద్ద భాగ్యము. మనస్సు యొక్క సంతోషము లభించిందంటే సర్వ ప్రాప్తులు లభించినట్లే. అప్రాప్తి అన్న వస్తువేదీ లేనే లేదు, అందుకే ఇచ్ఛామాత్రం అవిద్యగా (కోరికలంటే ఏమిటో తెలియనివారు) అయ్యారు.

### స్లోగన్:- వికర్మలను చేసే సమయము గడిచిపోయింది, ఇప్పుడు వ్యర్థ సంకల్పాలు, మాటలు కూడా చాలా మోసగిస్తాయి.